# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 07 ఫిబ్రవరి 2023


## రాష్ట్ర ప్రభుత్వం జీతాలు, పింఛన్లు చెల్లింపు జాప్యంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**- టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి డిమాండ్**



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పింఛను దారులకు జీతాలు చెల్లింపులు పదో తారీఖు వస్తున్నా చెల్లించకపోవడం దారుణమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నుంచి ఆరు నెలల వేతనాలు ఇవ్వాల్సి ఉందని పంచాయతీల్లో విద్యుత్తు బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అప్పులు రాష్ట్ర ప్రజలపై భారం పడుతోందన్నారు. ఉద్యోగ సంఘాలను, ఉపాధ్యాయులను అక్రమంగా కేసులు పెట్టడం హేయమైన చర్య అన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ ఎండమావిలా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగులను వేధించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## రాయచోటిలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మంత్రికి విన్నవించిన ఎంపి, ఎమ్మెల్యే



రాయచోటి.ఫిబ్రవరి06 ప్రభాతవార్త

రాయచోటికి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్‌లోని మంత్రి కార్యాలయంలో మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు కలిశారు. నూతనంగా ఏర్పడిన రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఉద్యోగులు నివాసాలు ఏర్పరుచుకున్నారని, అన్ని వర్గాల విద్యార్థులు సౌకర్యం దృష్ట్యా కేంద్రీయ విద్యాలయం అవసరం ఎంతో ఉందని, స్థల సేకరణ కూడా పూర్తయిందని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోగా రాయచోటిలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభించాలని మంత్రివర్యులకు మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు విన్నవించారు. అలాగే మదనపల్లిలో కూడా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని, ఈ రెండింటిని మంజూరు చేసి ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే మీ చేతులమీదుగానే ప్రారంభించాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మంత్రి ధరే ్మంద్రప్రదాన్‌కు మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు కోరారు.

# జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

**అధికారులకు కలెక్టర్ విజయ్ రామరాజు**





కడప, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు నిర్దేశిత లక్ష్య సాధన దిశగా అడుగులేస్తూ ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి,మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు.. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో కలెక్టర్ వి.విజయరామ రాజు.. నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లేఅవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి నిర్మాణ ఫలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. అధికారులు సమావేశానికి వచ్చేముందు సమగ్ర నివేదికలతో అవగాహన కలిగి అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. అధికారులు చేసిన పనిని ఆన్ లైన్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రాధాన్యత భావన నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్ డి ఓ లు వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, తదితరులు హాజరయ్యారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు ఉక్కుపాదం మోపాలి

**హెచ్‌వోడిలు నెలకు రెండు సార్లు బాలికల హాస్టల్స్ విజిట్‌చేయాలి**

**జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



రాయచోటి, ఫిబ్రవరి06, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని వివిధ శాఖల హెచ్‌వోడిలు ప్రతి నెల రెండు సార్లు బాలికల హాస్టల్‌లు విజిట్ చేసి విద్యార్థినిల సమస్యలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్పందన హాల్లో వసతి గృహాలలో చదివే బాలికల సంరక్షణపై అధికారులతో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 53 ప్రభుత్వ బాలికల వసతి గృహాలు ఉన్నాయన్నారు. జిల్లాలోని వివిధ శాఖల హెచ్‌వోడీలు నెలకు రెండు సార్లు బాలికల హాస్టల్‌లను విజిట్ చేసి విద్యార్థినిల సమస్యలను గుర్తించాలన్నారు. 10 నుంచి 15 సంవత్సరాల లోపు వసతి గృహాలలోని విద్యార్థినులు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. అధికారులు వసతి గృహాలను విజిట్ చేసినప్పుడు అక్కడ టీచర్‌లను బయటకు పంపి విద్యార్థినిల సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. సమస్యలు చెప్పలేకపోతే ఒక తెల్లటి పేపర్‌మీద రాసి అవి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పుడే వారు నిర్భయంగా అధికారులను తమ సమస్యలను చెబుతారన్నారు. ఈ మధ్యకాలంలో హాస్టల్ విద్యార్థినుల పట్ల కొన్ని సమస్యలు గుర్తించడం జరిగిందని అలాంటి సమస్యలు పునరావృత్తంకాకుండా ప్రతి అధికారి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్, సచివాలయ పోలీసులు హాస్టల్ విజిట్ చేసేటప్పుడు ముఖ్యంగా విద్యార్థినులకు లైంగిక విద్య, అనీమియా నివారణ, బాలికల ఆరోగ్య సమస్యలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలు తలెత్తినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో బాల్యవివాహాలు నిర్మూలనకు అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే ప్రభుత్వమే నియమనిబంధనలు ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**కలెక్టర్ విజయ్ రామరాజు**



కడప, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరిం చాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభాభవనంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వి. విజయ్ రామ రాజు తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, డ్వామ, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ మోహన్, నరసింహులు, చంద్రమౌళిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామ రాజు మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు,జడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, హౌసింగ్ పీడి కృష్ణయ్య, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మెప్మా పీడి రామమోహన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వర రావు, సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, డీఈవో దేవరాజు, ఐసిడిఎస్ పి.డి. ఎం. ఎన్. రాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలతో నిరుపేదలు ఆనందమయం

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా**



కడప, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

దేశం లో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రతి ఇళ్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందుతున్నాయని అన్నారు. సోమవారం స్థానిక 47/1 డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పాకా సురేష్ ఆధ్వర్యంలో అక్కాయపల్లి సచివాలయం- 3 పరిధిలోని అక్కాయపల్లిలోని పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్దనున్న వీధి నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. అలాగే 47/1 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పాకా సురేష్‌ను గడప గడపకూ మన ప్రభుత్వం" ఘనంగా నిర్వహించినందులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అభినందించారు. 91 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉపముఖ్యమంత్రికి అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ మరియు రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పాకా సురేష్, మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, డైరెక్టర్ బంగారు నాగయ్య, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, నిరంజన్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, బండి ప్రసాద్, రెడ్డి ప్రసాద్, మగ్బుల్, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, చైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రజా కోర్టులో నిలబెడతాం

**మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి**



రాయచోట, ఫిబ్రవరి06, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజా కోర్టులో నిలబెడతామని జగన్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణం 14వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని వీధులలో తిరుగుతూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించారు. ఒక్కఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అదోగతిపాలు చేశాడన్నారు. తాము ప్రజలు కష్టాలు తెలుసుకునేందుకు వెళుతుంటే 2019 ఎన్నికలలో తెలయక జగన్ పార్టీకి ఓట్లు వేశామని ఇప్పుడు బాదపడుతున్నామని ప్రజలు అంటున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను తీసుకురాకపోగా టిడిపిలో తీసుకొచ్చిన పరిశ్రమలకు తుగ్లక్ నిర్ణయాలతో వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గాజులఖాదర్‌బాష, బోనమల ఖాదర్‌వలి, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, అతావుల్లా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై దారుణ రోడ్డు ప్రమాదం

**లారీ ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం శరీరం చిద్రం**

**300 మీటర్లు మృతదేహాన్ని తీసుకెళ్లిన లారీ**



బోయనపల్లె వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇంజనీరింగ్ విద్యార్థి బాబాఫకృద్దీన్, (విద్యార్థి ఫైల్‌పోటో)

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కడప - రేణిగుంట జాతీయ రహదారిపై సోమవారం మండలంలోని బోయనపల్లె వద్ద దారుణ రోడ్డు ప్రమాదంలో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ప్రమాదం తర్వాత సుమారు 300 మీటర్లు దూరం మృతదేహాన్ని లారీ ఈడ్చుకెళ్లింది. సుమారు వెయ్యి మంది విద్యార్థుల్లో విషాదం నింపిన రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బాబాఫకృద్దీన్(18) కంప్యూటర్‌సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సింహాద్రిపురం మండలం బిదినంచెర్ల గ్రామానికి చెందిన ఫకృద్దీన్ కళాశాలలో క్లాసులు ముగిసిన వెంటనే రూముకు వెళుతుండగా తిరుపతి వైపు వెళుతున్న కంటైనర్ లారీ ఢీకొంది. ప్రమాదంలో ఫకృద్దీన్ హృదయవిదారకంగా మరణించాడు. తల నుజ్జు నుజ్జు కావడం, శరీర భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. చాలా దూరం పాటు ఫకృద్దీన్‌ను లారీ టైర్ల మధ్య ఇరుక్కుని విరుచుకుపోయి ఉంది. మృతదేహం శరీర భాగాలను పోలీసులు రోడ్డుపై నుంచి తొలగించి మానవత్వం చాటుకున్నారు. ఎమ్మెల్యే ఇంటికి సమీపంలోనే ప్రమాదం జరగడంతో తెలుసుకుని సంఘటన స్థలాన్ని మల్లికార్జునరెడ్డి పరిశీలించారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే మేడాతో పాటు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైకాపా నేతలు ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పరిశీలించి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

**కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్‌చంద్,**



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కడప కార్పొరేషన్ స్పందనలో నగరవాసులు వినతులను ఇస్తున్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో జాప్యం జరుగుతోంది. వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామని పాలకవర్గం, అధికారులు చెబుతున్నప్పటికీ ఆచరణ అంతం మాత్రంగానే ఉంది. నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరుగుతోందని అర్జీదారులు పేర్కొంటున్నారు. ఇంజినీరింగ్ 18, టౌన్‌ప్లానింగ్ అర్జీలు 9, పబ్లిక్ హెల్త్ 9, రెవెన్యూ 1, యూపీఏ 2 అంర్జీలు, ఎస్టాబ్లిష్‌మెంట్ 5 వంటివి భాగాలతో పాటుగా హౌసింగ్ 3, ఐసీడీఎస్ 1, ఆర్అండ్‌బీ 1, ఏపీఎస్‌డీసీఎల్ 1, కడప సి.కె.దిన్నె తహసీల్దార్లకు 2 అర్జీలు వచ్చాయి. మొత్తం 53 అర్జీలను కడప నగరవాసులు అధికారులకు అందించారు. కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్‌చంద్, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, ఎస్ఈ రత్నంరాజు, ఈఈ నారాయణ స్వామి, డీఈఈలు కరీముల్లా, వేణుగోపాల్, రాజేష్, అబిద్, ఆర్ఓలు కన్నయ్య, విజయభాస్కర్ గౌడ్, ఏఈలు మణి గోపాల్‌రెడ్డి, అంజని కుమార్, అబ్దుల్ రవూఫ్, నిరూపమ, ఎంహెచ్ఓ ప్రశాంత్ వర్ధన్, ఏసీబీ నాగేంద్ర, టీపీవో రామారావు, చంద్రమోహన్, ఏడీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే గుణపాఠం చెబుతారు

**పుట్టా సుధాకర్ యాదవ్**



చాపాడు, ఫిబ్రవరి06 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలలో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మైదుకూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పుల్లారెడ్డి నగర్. బద్రిపల్లె గ్రామాలలో సర్పంచ్ గుత్తి మల్లీశ్వరి, వీరనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల దోపిడీ వల్ల ఈరోజు రాష్ట్రం దివాలా తీసిందన్నారు. ఎన్నికలకు ముందు మద్యపాన నిషేధం చేస్తామని అనంతరం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ, అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట లేదన్నారు. అసైన్డ్ భూములను ఎస్సీ. ఎస్టీలకు, భూములు లేని నిరుపేదలకు ఇవ్వాలని, అలాకాకుండా కార్యకర్తలకు, బినామీ పేర్లతో దోపిడీకి కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ విధంగా కుట్ర పన్నితే చట్టపరంగా కోర్టుకైన వెళ్తామని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగలం పాదయాత్ర 11వ రోజు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందన్నారు. వైకాపా నాయకులు చేస్తున్న అరాచకాలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు రానున్న ఎన్నికలలో ప్రజలే చరమగీతం పాడతారన్నారు .ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి సభ్యుడు మేకల బాబు. టిడిపి ఎన్నారై అబ్దుల్ కరీం. మొగిలి రామాంజనేయులు. కొండపల్లి ఉమాకాంత్. టిపోపల్లి రవిశంకర్ రెడ్డి. మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి. వెంకట రమణారెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ బైక్ - లారీ ఢీ

**- యువకుడు దర్మరణం - తండ్రికి గాయాలు**

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

చాపాడు మండలం అనంతపురం గ్రామానికి చెందిన రాజారత్నం, తన కుమారుడు ఆనంద్ ఇంటి వద్ద ఏర్పాటు చేసుకున్న చిల్లర అంగడికి వస్తువులు కొనుగోలు చేసేందుకు వారి మోటారు బైకులో ప్రొద్దుటూరుకు సోమవారం ఉదయం వెళ్తుండగా లింగాపురం వద్ద గల కేసీ కెనాల్ సమీపంలో ఎదురుగా వస్తున్న పశువులను తప్పించుకొని పక్క రోడ్డులో వెళ్తుండగా మోటారు బైకు వెనకే వేగవంగా వస్తున్న లారీ ఢీ కొంది. దీంతో ఆనంద్ (16) అక్కడికక్కడే దుర్మరణం చెందగా రాజార్నతం ఎగిరి పక్కన పడడంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. రూరల్ ఎస్సై హైమావతి కేసు న మోదు చేసుకొని ఆనంద్‌ను శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వసుపత్రికి తరలించారు. మరణ వార్త విన్న తల్లి మేరీ, కూతురు సుజాత రోదనలతో ఆ ప్రాంతం మిన్నంటింది.

## వాలంటీరు వ్యవస్థ ద్వారా గడప వద్దకే ప్రభుత్వ పథకాలు

**- ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ**



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన అనతి కాలంలోనే 90 శాతం పైగా సంక్షేమ పథకాలను ప్రజల గడప ముంగిటకే చేర్చే విధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలను వాలంటీర్ల ద్వారా తీసుకుపోవడం ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, బద్వేలు నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బయనపల్లి సమీపంలోని బొజ్జిరెడ్డి కళ్యాణ మండపంలో బద్వేలు మండల పరిధిలోని గృహ సారథుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన దిశగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికై ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనను చూసి విమర్శలు చేస్తున్న ప్రతిక్షాలకు ధీటుగా రాబోవు 2024 ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మండల పరిధిలోని 9 సచివాలయాలలో కన్వీనర్లు, వాలంటీర్లు ఉన్నారని, వారికి తోడుగా గృహ సారథులను ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటకే అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్ళి ముందుగా గత మరియు ప్రస్తుత పరిపాలనను పోల్చి కరపత్రాన్ని చదివి వివరించి వారికి అందజేయాలన్నారు. గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్న పోలిరెడ్డి, ఎంపిపి రామసుబ్బారెడ్డి, కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, సింగల్ విండో శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, జేసిఎస్ మండల ఇన్‌ఛార్జ్ నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యమపాశాలు ఈ కరెంటు తీగలు

**-పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా స్పందించని వైనం**



వీరబల్లి, ఫిబ్రవరి06 ప్రభాతవార్త

మండలంలో చాలా గ్రామాలలో విద్యుత్ వైర్లు మరమ్మత్తులకు నోచుకోక యమపాశాల్లా వ్రేలాడుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. తాటిగుంటపల్లి పంచాయతీలోని గ్రామాలలో విద్యుత్ ప్రధాన తీగలు జనాల నివాస ప్రాంతాలలో చేతులకు అందే ఎత్తులో ఉన్నాయి. వాటితో ఎక్కడ గ్రామస్థులు ప్రాణాలు పోతాయోనని భయపడుతున్నారు. పలుసార్లు విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. మరో వైపు 15 రోజులు ముందు గడప గడపకు వచ్చిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి అడ్డదిడ్డంగా వేలాడుతున్న కరెంటు తీగలు గురించి, విద్యుత్ స్థంబాల పరిస్థితి గురించి ఆ గ్రామస్థులు తెలిపారు. తక్షణం ట్రాన్స్‌కో ఏఈ శ్యామ్‌కు, సచివాలయ లైన్‌మెన్‌కు త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు. తెలిపి 15 రోజులు అవుతున్నా నేటికి మరమ్మత్తులు చేసినదాఖలాలు లేవు. దీంతో ఆ గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

## స్పందన పిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్



రాయచోటి, ఫిబ్రవరి06 ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పంద కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్జీదారులను పదే పదే కార్యాలయాల చుట్టు తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొనిరెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.10లకే భోజన కార్యక్రమానికి ఏడాది పూర్తి

### ప్రారంభించిన ఎమ్మెల్యే రామచల్లు



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 6

ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో కొత్తపల్లి సర్పంచ్ కొన్ని రెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పోలిరెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించే 10 రూపాయలకే భోజన కార్యక్రమానికి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కేక్ కట్ చేసి సోమవారం భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరుడు శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏడాది క్రితం 10 రూపాయలకే భోజన కార్యక్రమాన్ని తానే ప్రారంభించానని నేటికీ దిగ్విజయంగా ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు ప్రస్తుతం కనీసం 50 రూపాయలు ఉన్న భోజనం పది రూపాయలకే అందించడం గొప్ప విషయం అన్నారు అలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించేందుకు శక్తిసామర్థ్యాలను అందించాలని భగవంతుని ఆకాంక్షించారు. కొని రెడ్డి శివ చంద్రారెడ్డి మాట్లాడుతూ పది రూపాయలకే భోజనం కార్యక్రమం దివ్యంగా ఏడాది పూర్తి చేసుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు శక్తి ఉన్నంత మేరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత నరాల రామారెడ్డి కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కొని రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటి రాష్ట్ర అధ్యక్షుడిగా యర్రగుడి చంద్రబాబు



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 6

ప్రభాతవార్త

షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ జనరల్ బాడీ సమావేశంలో ఏపీ రాష్ట్ర కమిటి నూతన అధ్యక్షుడిగా వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు కు చెందిన ఎర్రగుడి చంద్రబాబును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో శ్రీరాముల దేవదానం (కర్నూలు జిల్లా) అంగలకుర్తి ఏసన్న (ప్రకాశం జిల్లా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరేటి రమేష్ (కృష్ణాజిల్లా) రాష్ట్ర కార్యదర్శులుగా మేకల శేఖర్ (వైయస్సార్ జిల్లా) కైలా రాంబాబు (గుంటూరు జిల్లా) కోశాధికారిగా జల్లి ఓబులేసు (వైయస్సార్ జిల్లా) ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొదమల డేవిడ్ రాజు (ఎన్టీఆర్ జిల్లా) రాష్ట్ర ఉద్యోగ విభాగ అధ్యక్షులుగా పాదం చంద్రశేఖర్ (చిత్తూరు జిల్లా) రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా కొట్టేటి సరిత రాజేశ్వరి (ఎన్టీఆర్ జిల్లా) రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు మరియు ఎగ్జిక్యూటివ్ నెంబర్ అగిలి సురేష్ నాగులారపు ఓబయ్య (వైయస్సార్ జిల్లా) రాష్ట్ర న్యాయ సలహాదారులుగా టీఎం జయాకర్ ఇండస్ట్రియల్ రింగ్ రాష్ట్ర అధ్యక్షులుగా కటికల రవికుమార్ లను ఎన్నుకున్నారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దళితుల అభివృద్ధి సంక్షేమ పథకాలపై నిర్లక్ష్యం వహించకుండా వాటిని వెంటనే పునరుద్ధరించాలని ఎస్సీల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించిన ఎస్సీ ఎస్టీలు గద్య దించడానికి కూడా వెనకాడకుండా మరింత పట్టుదలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎన్ఎస్ఎఫ్డిసి ఎన్ఎస్కేఎఫ్డిసి కేంద్ర పథకాలను పారిశ్రామిక ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులు మైనారిటీ నాయకులు షేక్ గౌస్ బాషా నాగేంద్ర అంబేద్కర్ మండేపూడి రాజు భాగ్యరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు క్షయ సంపూర్ణ నిర్మూళనే ప్రధాన లక్ష్యం



గోపవరం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త;

కుష్టు క్షయ సంపూర్ణ నిర్మూళనే ప్రధాన లక్ష్యం జిల్లా అదనపు వైద్యాదికారి ఖాదర్ వలి అన్నారు.మండలంలోని పిపి కుంటలోని పాఠశాలలో కుష్టు వ్యాది నివారణపై అవగాహణా సదస్సును సోమవారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయాలపై అవగాహణ కలిగి ఉండాలన్నారు. అదే విదంగా ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు.కార్యక్రమంలో బాగంగా ఆ గ్రామంలో పర్యటించి ప్రజలకు పలు రకాలైన ఆరోగ్య విషయాలపై అవగాహణ కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, సిహెచ్ఓ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్దతులను పాటించాలి



గోపవరం,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త;

ప్రకృతి వ్యవసాయ పద్దతులను పాటించాలని ఎంఎస్ఓ డాక్టర్ ఎం, నాగ రాజు అన్నారు.ప్రకృతి వ్యవసాయంపై అవగాహణా సదస్సును సోమవారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతాష్టాంతకంగా అమలు చేయనున్నాయన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలన్నారు, జీవామృతం,కషాయాలతో పైర్లపై ఏర్పడే చీడ పీడలను నివారణ చేసేందుకు రైతులు అవగాహణను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఓ అరవిందనాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న పోస్టర్ విడుదల



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న స్పెషల్ పోస్టర్ కవర్ ముద్రించినందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈనెల 6వ తేదీ స్థానిక బీసీ సంక్షేమ సంఘం భవనంలో వడ్డెర సంక్షేమ సంఘం కార్యవర్గం సమావేశంలో తీర్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రమణయ్య, గౌరవ అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి నారాయణ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బత్తల శ్రీనివాసులు, జిల్లా ప్రచార కార్యదర్శి నంద్యాల సుబ్బరాయుడు, గౌరవ సలహాదారులుగా రామచంద్ర, యువజన ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు సుబ్బరాయుడు, వేణు, వెంకటరమణ, వెంకటేష్, ఆదినారాయణ, శ్రీనివాసులు, ఎం.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష పరికాలు ప్రారంభించిన డాక్టర్లు



ముద్దనూరు, ఫిబ్రవరి06 ప్రభాతవార్త

ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు ప్రత్యేక పరీక్ష పరికరాలను ఇక్కడి ప్రభుత్వ డాక్టర్లు, డాక్టర్ కరిష్మా, డాక్టర్ శ్రీకాంత్,లు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ, ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో, బయో కెమిస్ట్రీ అనలైజర్, ఎలక్ట్రోలైట్స్ అనలైజర్, యూరిన్ అనలైజర్, లను ప్రారంభించినట్లు తెలిపారు. బయో కెమిస్ట్రీ అనలైజర్ ద్వారా షుగర్ పరీక్ష ప్రోటీన్ పరీక్ష అలాగే కిడ్నీ పరీక్షను చేయవచ్చు అన్నారు. ఇకపోతే ఎలక్ట్రోలైట్ అనలైజర్ ద్వారా శరీరానికి అతి ముఖ్యమైన సోడియం పొటాషియం పరీక్షలను చేయవచ్చన్నారు.ఇకపోతే యూరిన్ అనలైజర్ ద్వారా యూరిన్ లో రక్తం పడడం , యూరిన్లో షుగర్ లెవెల్స్ తదితర పరీక్షలను చేసేందుకు ఉపయోగపడతాయన్నారు. ఆరోగ్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, ఈ మూడు పరికరాలను ఉపయోగించి తగు పరీక్షలను చేయించుకోవచ్చు అన్నారు.ప్రస్తుతం ఈ మూడు పరీక్ష పరికరాలు రోగులకు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన కమలాపురం విద్యార్థిని సత్కరించిన పుత్తా

### - రూ.లక్ష ఆర్థిక సాయం



కమలాపురం, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మధ్య తరగతి విద్యార్థిని దీక్షిత జమ్ము కాశ్మీర్ గుల్‌మార్గ్ ప్రాంతంలో జరగనున్న కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి పోటీలను ప్రధాన మంత్రి మోదీ ప్రారంభించనుండగా ఆ పోటీల్లో పాల్గొనడానికి వెళ్తున్న దీక్షిత విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఏప్రిల్ నెలలో స్వీడన్‌లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థినిని స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దీక్షితకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించి తదుపరి ఖర్చులు కూడా తానే భరిస్తానన్నారు. ఆమె క్రీడల్లో కూడా రాణించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అంకిరెడ్డి, వాసుదేవరెడ్డి, లక్ష్మీరెడ్డి, ఖాదర్‌బాషా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు ఎల్లారెడ్డి, స్కూలు పీడీ తదితరులు పాల్గొన్నారు.

## 11, 12వ తేదీల్లో రాయలసీమ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

కడప నగరంలో సరోజినీ నగర్ జ్యోతి కెమికల్స్ సాయిబాబా ఆలయం వద్ద గల మైదానం నందు ఈనెల 11, 12 తేదీల్లో రాయలసీమ స్థాయి బాల్ బ్యాడ్మిం టన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నగర ప్రముఖుడు కొండా సుబ్బయ్య ఒక ప్రకట నలో తెలిపారు. క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని కొండా సుబ్బయ్యతో పాటు టోర్నమెంట్ కోఆర్డినేటర్ శేషయ్య పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8341307616, 961881334 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## జగన్ సంక్షేమ పాలనను కొనియాడుతున్న ప్రజలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 6

ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధితో జగన్ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం వ్యక్తపరుస్తూ కొనియాడు ఉండటం సంతోషకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం కొత్తపల్లి పంచాయతీ ప్రకాష్ నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు అయిన సందర్భంగా కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంభం వెంకటేశ్వర్లు కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, వైసీపీ శ్రేణుల మధ్య ఆయన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సహకారంతో దిగ్విజయంగా 200 రోజులు పూర్తి కోవడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి నెలకు ఏడు నుంచి పదివేల వరకు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు కేవలం సాంకేతిక కారణాలవల్ల పథకాలు లబ్ధి చేకూరని ప్రజలు తమ దృష్టికి చేస్తున్నారని, అధికారులతో అక్కడికక్కడే సమస్యకు పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారామ్‌రెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శి కంభం వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి రక్తదానం చేసిన అధ్యాపకుడు



పోరుమామిళ్ళ రూరల్, ఫిబ్రవరి 6ప్రభాతవార్త:

బ్రహ్మంగారిమఠం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శివకుమారిని తల్లిదండ్రులు పోరుమామిళ్ళలోని ఓఎల్ఎఫ్ ఆసుపత్రిలో చేర్పిం చారు. రక్త ం తక్కువై నీరసంతో స్పృహ లేకుండా ఉందని వైద్యులు తెలిపారు. వెంటనే ఓ-నెగిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోమని తల్లిదండ్రులకు చెప్పగా, రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించారు. పోరుమామిళ్ళ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ సివిక్స్ లెక్చరర్ వెంకట్ రక్తదానం చేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రతి నిధులు రసూల్, ప్రసాద్‌లు రక్తదానం చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అఖిల్, విజయ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ రామ్మోహన్‌లు పాల్గొన్నారు.

## జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



సంబేపల్లి.ఫిబ్రవరి06

ప్రభాతవార్త

మండల పరిధిలోని దుద్యాల గ్రామం సచివాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ జిల్లా నియంత్రణ సంస్థ వారి ఆదేశాలమేరకు ఛైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆద్వర్యంలో సోమవారం దుద్యాల గ్రామ సచివాలయం నందు ఉచిత ఆరోగ్య వైద్య శిభిరం సంబేపల్లి డా.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ గురించి యువతులకు ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే ఏఆర్టి మందులు గురించి వివరించినట్లు తెలిపారు. ఈ వైద్య శిభిరానికి దాదాపు 87 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సిహెచ్‌వో రాణి, రవిశంకర్, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు ముప్పు



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

కర్ణాటక చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు ముప్పు మంచుకొస్తుందని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డా.కుంచెం వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. భద్రా జలాశయం నుంచి 29.50 టీఎంసీల నీటిని 5.56 లక్షల ఎకరాల ఆయకట్టుకు తరలిస్తారని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌లో రూ.5300 కోట్లు కేటాయించిందని కూడా చెప్పారు. మోదీ మడి జిల్లాలకు 7.94 లక్షల ఎకరాలపై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. సోమవారం విలేకరులతో కుంచెం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ అప్పర్ భద్ర వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం త్వరలోనే సుప్రీం కోర్టు ఒరిజినల్ షూట్ దాఖలు చేయడానికి కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణంతో రాయ లసీమ ప్రాంత జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చోద్యం చూస్తున్నట్లు విమర్శించారు. రాయలసీమకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. భారత ప్రధాని మోదీకి వినతిపత్రాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. సీమ జిల్లాలకు అన్యాయం జరగకుండా చూడాల్సి న బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

## లోక్ అదాలత్‌పై అవగాహన సదస్సు

దువ్వూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మైదుకూరు కోరట్టులో ఈనెల 11న జరిగే లోక్ అదాలత్‌పై తహసీల్దారు కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ అయ్యే కేసులన్నీ ఆ రోజు రాజీ చేసుకోవచ్చన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని కావునా ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి, డీటీ షఫీ, ఎండీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏవో నాగేంద్ర బాబు, సహాయ ప్రభుత్వ న్యాయవాది నరసింహ శర్మ పాల్గొన్నారు.

## చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి. చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని బీసీ మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మయ్య, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, స్టెప్ సీఈవో సాయిగ్రేస్‌లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేంద్ర యువజన వ్యవహారాలు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ పోటీలను కడప మున్సిపల్ మైదానంలో నిర్వహించారు. క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఆటలు ఆత్మ విశ్వాసం పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. జిల్లా నెహ్రూ యువ అధికారి మణికంఠ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడమే మా ఉద్దేశమన్నారు. పోటీల్లో 12 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ప్రథమ బహుమతి మరియాపురం, ద్వితీయ బహుమతి రాయచోటి వీఆర్‌డీఎస్ గెలుపొందాయి. గెలుపొందిన జట్లకు నగదు బహుమతి, ట్రోఫీ, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ అధికారి మణికంఠ, క్రీడాకారులు నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డికోట పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం కర్మ



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని రెడ్డికోట పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. సోమవారం ఉదయం మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బీఎస్ఆర్ మండల యువత అధ్యక్షుడు గంగరాజు ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. నేటి ప్రభుత్వంలో ప్రజలు పెంచిన పెట్రోలు, డీజిల్, ధరలు, నిత్యావసర సరుకులు, రైతులకు గిట్టుబాటు ధర లేకుండా ఇలా పలు సమస్యలపై ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్‌ల ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం తెదేపా ప్రశ్నావళిని పలువురికి పంచిపెట్టి వారి నుంచి ప్రజా వ్యతిఏక విధానాలపై సమాధానాలు రాబట్టారు. పంచాయతీలో అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రెడ్డికోట, కోటకొండ, కుక్కరాజుపల్లి టీడీపీ నాయకులు గురునాథరెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, కోటకొండ రెడ్డప్ప, రాఘవరెడ్డి, నరసింహులు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్ర అరెస్టు అక్రమం

### - బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

తెదేపా నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వమే భూ కబ్జాలను ప్రోత్సహిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారిపై అరెస్టులు చేయడం అక్రమమని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ మండిపడ్డారు. సోమవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా జిల్లా మచిలీపట్నం వైసీపీ నాయకులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అధికార పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు జరుగుతున్న కుట్రలను ఆపేందుకు టీడీపీ నాయకులతో స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని జగన్ సర్కార్ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గద్దం శ్రీనివాసులు, ఆవుల వెంకటేష్, వర్ధిబోయిన రాము, పిల్లి సూరి, అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు నాయకుల సంబరాలు



రాజుపాలెం, ఫిబ్రవరి06,

ప్రభాతవవార్త.

రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి 200 రోజులు పూర్తి చేసుకొని రాష్ట్రంలోనే ముందంజలో ఉన్న సందర్బంగా మండల వైసిపి నాయకులు వైసిపిపార్టీ మండలఅధ్యక్షులు గుద్దేటి రాజారామ్మోహన్‌రెడ్డి అద్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా మండల వైస్ యంపిపి వెలవలి నారాయణరెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మందంజలో ఉన్న మన నాయకులు ఎమ్మెల్యే రాచమల్లు ప్రజా సమస్యలను తెలుకుంటూ పరిష్కరించుటలో కూడా మందుంటూ అందరికి ఆదర్శగా ఉన్నారని తెలిపారు. రాజారామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న పరిపాలనలో ఎన్నికలమెనిఫేస్టోలోని అన్నిహామీలను నెరవేర్చిన ఘనత వైసిపికే దక్కిందన్నారు.200 రోజులు గడపగడప కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి వారి కుటుంబంనకు అందిన జగనన్న సంక్షేమ పథకాలు వివరించి అందరి మన్ననలు అందుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని మండల వైసిపి నాయకుల తరుపున అభినందిస్తూ ఆయన వెంటనడిచిన మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,వెలవలి శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గోవర్దన్‌రెడ్డి, వెంకటరెడ్డి, బూతూరు వెంకటరామిరెడ్డి, గౌతంరెడ్డి, సాజియా, బలరామిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, యార్డు డైరెక్టర్ జ్ఞానానందు, తదితరులు పాల్గొన్నారు.

## పంచ లింగాల వరకు వాహనాలను తిరగనివ్వాలి



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

నిత్యపూజేశ్వరుని దర్శనం కోసం వెళ్లే భక్తుల వాహనాలను పంచలింగాల వరకు వెళ్లనివ్వాలని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాలకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న మాదిరిగానే పంచలింగాల వరకు లారీలు, ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలని కోరారు. మహాశివరాత్రి పర్వదినం రోజున సిద్దవటం దగ్గర ఉన్న నిత్యపూజ స్వామి దర్శనానికి చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు, భక్తులు దర్శించుకోవడానికి తండోపతండాలుగా తరలి వెళ్తుంటారు. కానీ మధ్య మార్గంలోనే సిద్దవటం దగ్గర వాహనాలను ఆపేస్తున్నారు. ట్రాక్టర్లు, లారీలు వంటి వాహనాలు నిలిపివేయడం కారణంగా సామగ్రిని భక్తులు మోసుకుంటూ 7 కి.మీ నడవాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా పంచలింగాల వరకు ట్రాక్టర్లు, లారీలను తిరగనివ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణరావు, వై.హరి నారాయణ, వెంకటకృష్ణారెడ్డి, జి.రమేష్, కల్యాణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలి

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

వైసీపీ అభివృద్ధి, గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సచివాలయ కన్వీనర్లు గృహ సారథుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ సారథులే వైకాపా రథ సారథులని వారు చిత్తశుద్ధితో పని చేసి అధికారం మళ్లీ వైసీపీకే పట్టం కట్టేలా ప్రజా సంక్షేమానికి ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, సర్పంచ్ నూకా జయపాల్‌రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, గంగిరెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పులి సునీల్‌కుమార్, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10,11 వార్డులలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### 65 లక్షల పనులకు భూమ పూజ చేసిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 6

ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు నిర్మల బేకరీ రోడ్డు, 11 వార్డుకు సంబంధించిన ప్రసాద్ రెడ్డి హాస్పిటల్ రోడ్డు, కాన్పులాస్పత్రి నాలుగు రోడ్ల కూడలి వద్ద శ్రీరాముల పేట రోడ్డు విస్తరణ, కాలువలు ఆధునికరణ పనులకు దాదాపు 65 లక్షల రూపాయలతో సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎక్కడ ఏ విధమైనటువంటి అసౌకర్యం లేకుండా డ్రైనేజీ సిసి రోడ్లకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, స్థానిక పదో వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, 11వ వార్డు ఇన్చార్జి కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా నేతలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### 60 లక్షలతో ఈద్గా అభివృద్ధి పనులకు భూమి పూజ



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ఈద్గా మైదానాన్ని 60 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు తో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా పట్టణంలో ముస్లిం జనాభా అధికమవుతున్న నేపథ్యంలో రంజాన్ బక్రీద్ పండుగల సందర్భంగా ప్రార్థనలు జరుపుకునేందుకు ఈద్గా మైదానం అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఈద్గా అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు గతంలో 40 లక్షల వ్యయంతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించామన్నారు అలాగే 60 లక్షల వంచ అంచనా వ్యయంతో కాంపౌండ్ వాల్ పెంచడం మైదానంలో ఫ్లోరింగ్ నిర్మించడం తదితర మౌలిక వసతులు కల్పించేందుకే భూమి పూజ చేశామన్నారు. వచ్చే రంజాన్ లోపుగా పనులు పూర్తి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష వడ్ల ఖలీల్ కమాల్ భాష టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్ అంజుమన్ కమిటీ అధ్యక్షులు బొల్లవరం భాష వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసిపి నాయకులు పాలగిరి ఖాజా షేక్ నూరి ఇదాయత్ ఫరీద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## గంజికుంట ఫౌండేషన్ స్ఫూర్తిదాయకం

### - మాజీ ఎంపీ బుట్టా రేణుక



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

గంజికుంట ఫౌండేషన్ సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ఉమెన్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. నగరంలోని ఏడురోడ్లు, పాలెంపాపయ్య వీధిలో ఉన్న గంజికుంట ఫౌండేషన్ కార్యాలయందో ఆ సంస్థ ఏర్పాటు చేసిన గంజికుంట బుక్ బ్యాంక్‌ను సందర్శించి వీరతొగట క్షత్రియచే రూపొందించిన క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం బుట్టా రేణుక మీడియాతో మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ప్రతి మనిషి పది మందికి మేలు చేసినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని చెప్పారు. పేద వాడికి ఉపయోగపడే ఫౌండేషన్‌కు తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఛైర్మన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఫౌండేషన్‌ను వీవర్స్ డెవలప్‌మెంట్ కోసం 2015లో ఏర్పాటు చేశామన్నారు. గంజికుంట బుక్ బ్యాంక్, మ్యాట్రిమోని, హెల్ప్‌జ్ లాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుట్టా రేణుక భర్త నీలకంఠం, ఫౌండేషన్ కార్యదర్శి గంజికుంట గణేష్, సభ్యులు అంబటి కిరణ్మయి, డా.తిరుమలరావు, ప్రభాకర్, అమర్‌కుమార్, వంశీకృష్ణ, తొగటవీరక్షత్రియ సంఘం ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి గునిశెట్టి సాయికుమార్, బీసీ సంఘం ఈశ్వరయ్య, పద్మప్రియ, చంద్రారెడ్డి, మురళీ, వంశీ, శశి, శివ, పీఆర్టీయూ రామకృష్ణ, పుత్రా శివరామయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల గోడు పట్టించుకోండి

### - కామనూరు శ్రీనివాసులరెడ్డి



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 6,

ప్రభాతవార్త:

దీర్ఘకాలికంగా అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడప జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు వేలాది మంది భారీ ధర్నాను నిర్వహించారు. సోమవారం నాటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ రూ.26వేలు కనీస వేతనం, ఫేస్ యాప్ రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయ కోర్కెలు తక్షణం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, వివిధ ప్రాజెక్టులకు చెందిన నేతలు కుష్మావతి, భాగ్యమ్మ, వినోద, విజయ, అంజనాదేవి, చంద్రారెడ్డి, సుంకర రవి, నాగేంద్రబాబు, వెంకట సుబ్బయ్య, దీప, సుబ్బలక్ష్మి తదితరులతో పాటు అంగన్‌వాడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిబాబు యాదవ్ భౌతికకాయానికి నివాళులర్పించిన సుగవాసి ప్రసాద్‌బాబు



చిన్నమండెం.ఫిబ్రవరి06 ప్రభాతవార్త

సోమవారం ఉదయం రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం చిన్నరుసుపల్లెలో అనారోగ్యంతో మృతిచెందిన దేవరింటి గిరిబాబు యాదవ్ భౌతికకాయాన్ని మాజీ టీటీడి పాలక మండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సంబేపల్లి వ్యవసాయశాఖ అధికారిగా రామాంజులు రెడ్డి



సంబేపల్లి.ఫిబ్రవరి06 ప్రభాతవార్త

సంబేపల్లి మండల వ్యవసాయాధికారిగా ఎ.రామాంజులు రెడ్డి సోమవారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఇన్‌చార్జ్ వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న వెంకటరమణారెడ్డి రాయచోటి భూసార పరీక్ష ఏవోగా బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. మండలంలోని రైతులకు అందుబాటులో ఉంటానని అన్నారు. రైతులు సాగు చేసే పంటలపై పలు సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు రైతులకు అందిస్తానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

చాపాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మైదుకూరు ప్రొద్దుటూరు ప్రధాన రహదారి,నాగులపల్లె.దగ్గరసోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచందారు. వివరాలలోకి వెళితేమైదుకూరు పట్టణంలోని సాయినాథ పురానికి చెందినటంగుటూరు దస్తగిరిఅనే వ్యక్తితన ద్విచక్ర వాహనంలో ప్రొద్దుటూరు ఆసుపత్రి పని నిమిత్తంవెళ్లి తిరిగి వస్తుండగావెనుకవైపు నుండికారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. జరిగిన ఘటనపై చాపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐదుమంది పేకాటరాయుళ్ళ అరెస్ట్

**ఎస్ఐ వెంకటేష్**

పెద్దమండ్యం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



సోమవారం ఉదయమే ఎన్ఓపల్లె పంచాయితీ కనకంటావారిపల్లె సమీపంలో పేకట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకటేష్ తమసిబ్బందితో దాడిచేసి 5మందిని అదుపులోకి తీసుకుని వారినుండిరూ.2650రూపాయలు నగదుతోపాటి పేక ముక్కలను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎంరమణ,ఎన్ రాము,కనకంటివారిపల్లె,ఎస్మోపిరెడ్డి,ఎంక్రిష్ణప్ప,నాగోజినాయక్లు ఎన్ఓపల్లె కుచెందినవారిగి గుర్తించారు.వారిపైకేసునమోదు చేసినట్లుతెలిపారు.ఎన్నిసార్లు చెప్పినా వీరితీరు మారడంలేదని వీరిపై కఠినచర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అధ్యైర్యపడకండి త్వరలోనే మనపాలన వస్తుంది

**మాజీ ఎమ్మెల్యే శంకర్**

పెద్దమండ్యం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



త్వరలేనేమళ్ళీమన తెలుగు దేశంపార్టీ విజయఢంకా మ్రోగించపోతుందిఅధ్యైర్య పడకండి అంటూకార్యకర్తలకు సోమవారం మాజీఎమ్మెల్యే జిశంకర్ యాదవ్ భరోసాఇచ్చారు. మూడన్నరసంవత్సరం వైసీపిపాలనో ప్రజలువిసిగిపోయారని దీంతో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇదిఓర్వలేక లోకేష్పాదయాత్రకు అడ్డంకులుస ృష్టిస్తున్నారని అన్నారు.సోమవారం మ ండలలంలోని బంద్రేవు పంచా యితీ కురిమిరెడ్డిగారిపల్లెలో టిడిపినాయకులు మైసూర్ శ్రీనివాసులు తండ్రి వైకుంఠసమారాదనకు హాజరయ్యారు.ఈసందర్బంగాగ్రామం లోనిటిడిపి కార్యకర్తల సమావేశంలో ఆయనమాట్లాడారు.వైసీపిఎమ్మెల్యేలును అవమానపరుస్తూ ఫోన్ట్యాపింగ్లుచేస్తూ ఉండడంతోనే వైసీపిఎమ్మెల్యేలుపార్టీలో ఇమడలేకపోతున్నారన్నారు.ఈకార్యక్రమంలో మండలఅద్యక్ష్యుడు రమణ, వేమయ్య, రియాజ్.ఎస్టీసెల్మనోహర్,నటరాజనాయక్,గంగాధర,నాగేశ్వర,భానుయాదవ్,చలపతి,సధాకర్,ఒబులేసు,ఖాసీం,మల్లికార్జున,శివ,గట్టురెడ్డెప్ప పాల్గొన్నారు.

# కాలనీ ఇండ్లకు స్థలం కేటాయించని రెవెన్యూ సిబ్బంది

పెద్దమండ్యం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

8నెలలక్రితం ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పర్యటనలో పెద్దమండ్యం మండలం గెల్సంవారిపల్లెకు ఇండ్లు మంజూరుఅయ్యాయి. వారికిస్థలం కేటాయించాలని ఆనాడు స్థలంకేటాయిస్తామని చెప్పిన రెవెన్యూ అధికారులు నేటికిఆస్థలం కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సోమవారం ఎంపిపిపూర్ణచంద్రికారమేష్ ఆవేదనవ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో జగనన్న కాలనీ ఇండ్లునత్తనడకన సాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు.దీంతో వైసీపిపార్టీపై వ్యతిరేకత వస్తుందన్నారు.రెవెన్యూలో కార్యకలాపాలు సాగడంలేదని ప్రజలకు తీవ్రఇబ్బందులకు గురిచేస్తూ లేనిసమస్యలు స ృష్టిస్తూ వేధిస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారన్నారు. అవినీతిలేని జగన్పాలనకు రెవెన్యూసిబ్బంది తూట్లుపొడుస్తూన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

# మున్సిపాలిటిలో సమస్యల పరిష్కారానికి చర్యలు

**చైర్పర్సన్ మనూజారెడ్డి**

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



మున్సిపల్ స్పందనాలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని చైర్పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనా కార్యక్రమానికి చైర్పర్సన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ప్రజలు విన్నవించిన సమస్యల అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల స్పందనాలో విన్నవించిన సమస్యలను తక్షణం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పారిశుద్యం, నీటి ఎద్దడి, వీధి దీపాల మరమ్మత్తులు లాంటిసమస్యలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, ఆర్ఓ పల్లవి, డిఈ బండపల్లి శీరిష, కౌన్సిలర్లు ఆర్వి.శివారెడ్డి, భాను, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొల్లు రవీంద్ర అక్రమ అరెస్టును సహించం

**పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర**

కురబలకోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



టిడిపి బిసిసెల్ విభాగ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అక్రమ అరెస్టును ఖండిస్తున్నామంటూ రాజంపేట పార్లమెంటు బిసిసెల్ అధ్యఓఉలు పి.సురేంద్రయాదవ్ అన్నారు. ఆదివారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గ కురబలకోట మండలం అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి అవలంభిస్తున్న దోపిడి, దొంగతనాలను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్రను అరెస్టు చేయడం దుర్మార్గ చర్య అని కొనియాడారు. ప్రభుత్వ తప్పిదాలను, అక్రమాలను ప్రశ్నిస్తే అరెస్టు చేయడం సమంజసంగా లేదన్నారు. వెంటనే బేసరత్తుగా విడుదల కొల్లు రవీంద్రను విడుదల చేయాలని లేకుంటా వైకాపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సురేంద్ర వైఎస్ఆర్ సిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బిసిసెల్ అధ్యక్షులు తిమ్మయ్యకు సన్మానం

రామసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



మండల బిసిసెల్ అధ్యక్షులు తిమ్మయ్యకు సన్మాన కార్యక్రమం జరిగింది. స్థానిక జడ్పిటిసి కార్యాలయంలో మండల బిసిసెల్ అధ్యక్షులు తిమ్మయ్యను వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం తిమ్మయ్య మాట్లాడుతూ ఇన్నేళ్ళుగా వైఎస్ఆర్ పార్టీకి తాను అందించిన సహకారానికి తనకు మండల బిసిలకు అధ్యక్ష పదవిని అందించిన ఎంపి, ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సద్వినియోగం చేసుకొంటూ బిసిలకు న్యాయం జరిగేటట్లు ప్రవర్తిస్తూ మరింత ముందుకు వెలుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన అశోక్(29) దుకాణాలకు పాలప్యాకెట్లు సరఫరా చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక బైపాస్రోడ్డులో ద్విచక్రవాహనంలో వెలుతుండగా వెనుకనుంచి వస్తున్న ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో బెంగుళూరుకు రెఫర్ చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టన పోలీసులు తెలిపారు.

# మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీ చెరువుముందర కురవపల్లెలో స్థానిక సర్పంచ్ ఏ.రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మారెడ్డిల చొరవతో మంచీనీటి సమస్య పరిష్కారం అయ్యింది. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మోటారు మరమ్మత్తులకు గురైందని సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సర్పంచ్, కార్యదర్శి మోటారుకు మరమ్మత్తులు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

**మండలమీట్లో ఎమ్మెల్యే నవాజ్బాషా**

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నవాజ్బాషా తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రెడ్డమ్మ అధ్యక్షతన మండల సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకాలు అర్హులకు అందేలా అధికారులు చొరవ చూపాలన్నారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపట్టారన్నారు. గ్రామాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు కూడా వైద్యశాఖ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం శాఖల వారీగా అభివృద్ధి పనులను సమీక్షించారు. విధులపై ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. అవినీతి రహితంగా అధికారులు పనిచేయాలన్నారు. వేసవి సమీపిస్తుండడంతో నీటి ఎద్దడి నివారణకు కూడా ముందస్తు చర్యలుచేపట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్కుమార్, మార్కెట్యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపిపి వెంకటరమణ, ఎంపిడిఓ తాజ్మస్రూన్, ఈఓఆర్డి వెంకటసుబ్బయ్య, సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే స్పందన

**ఆర్డీఓ ఎంఎస్.మురళి**

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



ప్రజాసమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం స్పందనా కార్యక్రమం పెట్టిందని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డీఓ స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించి అర్జీలను ఆర్డీఓకు సమర్పించారు. ముఖ్యంగా భూమస్యలు, నవరత్న పథకాలపైన ప్రజలు విన్నవించడం జరిగింది. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ స్పందనాలో వచ్చిన సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సబ్కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లతో రెవెన్యూ సమస్యలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

**ఎమ్మెల్యే నవాజ్బాషా**

రామసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



మండల సర్వాభివృద్ధికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులైన ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు,సర్పంచ్ల సలహాలు, సూచనలు మేరకు పనులు చేయాలని ఎమ్మెల్యే నవాజ్బాషా స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కుసుమకుమారి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నవాజ్బాషా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. ఉపాధి హామీ పనుల ఎంపిక విషయంలో ఏపిఓ గౌరీశంకర్ ప్రజాప్రతినిధుల సూచనలు పాటించేదని ఆరోపణలపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక మీదట ప్రతి ప్రభుత్వశాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. సింగల్విండో అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు విక్రయాలలో కొంతమంది డీలర్లు అధిక ధరలకు విక్రయించడమే కాకుండా ఒక వస్తువు కొంటె దానికి సంబంధించిన లింక్గా ఇంకోకటి కొనాలనే నిబంధనలు పెట్టే రైతులను దొచుకొంటున్నారని తెలిపారు. ఏఓ మోహన్కుమార్ మాట్లాడుతూ ఎరువుల విక్రయాలలో అక్రమాలకు పాల్పిడే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని ఇప్పటికే ఇద్దరు డీలర్లు విశ్వనాథంశెట్టి, రియాజ్లపై కేసులు నమోదు చేశామని తెలిపారు. విద్యవైద్య,రోడ్లు శాఖలకు సంబంధించిన సమీక్షపై ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య,వైద్య రోడ్లుశాఖలో ఏవైనా పనులు నిధులు కొరతతో ఆగిఉంటే వాటిని గురించి వివారలు అందిస్తే నిధులు మంజూరుకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. వైఎస్ఆర్ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి, తహాశీల్దార్ రాజన్, ఎంపిడిఓ సురేష్బాబు, వైస్ ఎంపిపిలు రమణారెడ్డి, గంగాధర్నాయుడు, సర్పంచ్లు జికె శ్రీనివాసులు, చరణ్, తిప్పరాజు, రెడ్డప్పనాయుడు, మార్కెట్కమిటీ అధ్యఓఉలు శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డి,చలపతిరావు, పలు ప్రభుత్వశాఖల అధికారులు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్ధిని ఎంపిక

రామసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



మండలంలోని అరికెల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇందు రాష్ట్ర స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గురునాథం తెలిపారు. వాలీబాల్ అండర్-14 బాలికల విభాగంలో అరికలకు చెందిన విద్యార్థిని ప్రతిభచూపి జిల్లా జట్టుకు ఎంపికైందని తెలిపారు. పల్నాడుజిల్లా నరసారావుపేటలో ఈనెల 14 నుంచి 16వరకు జరిగే రాష్ట్రస్తాయిల పోటీలలో జిల్లా తరపున పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, పీడి వంశీ, తోటి విద్యార్థినులు, గ్రామస్థులు అభినందించారు.

# మహాలక్ష్మి అవతారంలో జనార్ధనస్వామి

రామసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి జనార్ధనస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10వ రోజు సోమవారం మహాలక్ష్మి అవతారంలోభక్తులకు దర్శనమిచ్చారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, నిర్వహించి భక్తులకు మహాలక్ష్మి దర్శనభాగ్యం కల్పించారు. స్వామిదర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి కృపను కల్పించారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి అన్నదాన ట్రస్టుకు 12టన్నుల కూరగాయలు వితరణ

**ఖాజాఫీర్, దాదాఫీర్లను కొనియాడిన సిఐ మురళీక్రిష్ణ**

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



శ్రీవారి నిత్యన్నదానానికి ప్రతినెల టన్నుల కొద్ది కూరగాయలు వితరణ ఇవ్వడం, పేదలు నివసించే కాలనీల్లో ఉచితంగా కూరగాయలు పంపిణీ చేసి తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్న దాదాపీర్, ఖాజాఫీర్లను రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ కొనియాడారు. సోమవారం తిరుమల-తిరుపతి దేవస్థానం నిత్య అన్నదానానికి మదనపల్లెలోని కూరగాయాల మండీ నిర్వాహకులు దాదాఫీర్, ఖాజాఫీర్ 12టన్నుల కూరగాయలు, ఆకుకూరలు వితరణగా అందజేశారు. టిటిడి వాహనంలో వాటిని తిరుమలకు తరలించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన సిఐ మురళీక్రిష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రామాంజనేయులు హాజరయ్యారు. కేజే మండి యజమానులు చేస్తున్న వితరణపై ప్రస్తావించారు. వారిని ఈ సందర్బంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇమ్రోజ్ఫీర్, మస్తాన్, అయూబ్, రెడ్డిరామ్, ప్రసాద్ చోటు, దేవేందర్, రాఉ చందన్, రాకేష్, మున్నా, అమీత్, బొరుగుల మాము, రత్నమ్మలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

కలికిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాళ్యం పంచాయితీ జంగంపల్లె దళితవాడలో వైభంగా శ్రీ ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు సుధాకర్, మాజీ ఎంపిటిసి వేణుగోపాల్లు దాతల సహకారంతో రూ.5లక్షల వ్యయంతో గ్రామంలో నూతనంగా ఆలయాన్ని నిర్మంచారు. ఆదివారం గ్రామస్థులు శ్రీ ఎల్లమ్మ అమ్మవారి దేవత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట చేయించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఈనెల 11న మహాల్లో ఉరుసు మహోత్సవం

కలికిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



మండలంలోని మహాల్ పంచాయితీలో ఈనెల 11, 12వ తేదీల్లో హజరత్ఖ్వాజు సయ్యద్ యూసఫ్అలీ బాద్షా ఉరుసు కార్యక్రమం జరుగుతుందని ఏపి సున్నీముసాయిక్ బోర్డు వ్యవస్థాపక అధ్యక్షులు హజరత్సయ్యద్షా జకారుద్దీన్, ఆగమోహిద్దిన్లు తెలిపారు. 175 ఉరుసు కార్యక్రమంలో భాగంగా 11న సాయంత్రం గంధ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు పార్టీల రాజకీయ నాయకులను జిల్లాస్థాయి అధికారులను కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. దీంతో సోమవారం సాయంత్రం కలికిరి ఎస్ఐ లోకేష్రెడ్డిని కలసి ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి అనుమతి మంజూరు చేస్తూ ఉరుసు కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా బందోబస్తు నిర్వహించాలని ఉరుసు నిర్వాహకులు ఎస్ఐకి విన్నవించడం జరిగింది.

# ఆనందరెడ్డిని పరామర్శించిన కిషోర్కుమార్రెడ్డి

కలికిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీ టిడిపి సీనియర్ నాయకులు ఎం.ఆనందరెడ్డిని సోమవారం సాయంత్రం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్కుమార్రెడ్డి పరామర్శించారు. ఇటీవల టిడిపి సీనియర్ నాయకులు ఆనందరెడ్డికి కాలు స్వల్ప చికిత్స జరిగింది. సమాచారం తెలుసుకొన్న కిషోర్కుమార్రెడ్డి ఆనందరెడ్డి స్వగృహానికి వచ్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు ఆర్.మల్రెడ్డి, చిన్నరెడ్డయ్య, మర్రికుంటపల్లె గ్రామ టిడిపి అధ్యక్షులు వెంకటపతి, పలువురు పాల్గొన్నారు.

# గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు పార్టీకోసం పాటుపడాలి

**ఎమ్మెల్యే నవాజ్బాషా**

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు పార్టీకోసం పాటుపడాలని ఎమ్మెల్యే నవాజ్బాషా అన్నారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లె సింగల్విండొ కార్యాలయ ఆవరణంలో సోమవారం జరిగిన పార్టీ సమావేశంకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. గత నాలుగేళ్ళల్లో సిఎం చేపట్టిన పలు పథకాల గురించి వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ సత్యపాల్రెడ్డి గృహసారధులు, కన్వీనర్ల నిధులు బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, జడ్పిటిసి ప్రమీళ రమణారెడ్డి, ఆర్బికె.ఛైర్మెన్ ప్రవీన్కుమార్రెడ్డి, సింగల్విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు బేష్ : ఎమ్మెల్యే

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేపట్టే ప్రతి పథకం ప్రజలకు చేరుతోందని రాష్ట్రంలో తండ్రిని మించిన తనయుడు జగన్మోహన్రెడ్డి అని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో కులమత పార్టీలకు అతీతంగా తమ ప్రభుత్వం పనిచేస్తొందని ఆయన అన్నారు. సోమవారం సాయంత్రం 6గంటలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. శాఖల వారీగా అధికారులు ప్రసంగించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ప్రమీళ రమణారెడ్డి, సింగల్విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్రెడ్డి, ఆర్బికె.ఛైర్మెన్ ప్రవీణ్కుమార్రెడ్డి, మదనపల్లె మార్కెట్యార్డు ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ లీలామాధవి, ఎస్ఐ పాతిమాబీ, ఏఓ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు వసంతకుమార్రెడ్డి, అమరనాథ్, ఏపిఎం రజని, సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఈనెల 10న జాబ్మేళా

కురబలకోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మదనపల్లె బిటి కళాశాలలో ఈనెల 10న నిర్వహించే జాబ్మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట ఎంపిడిఓ దిలీప్కుమార్ తెలిపారు. 10వ తరగతి పాసైన, పీజి చదివిన నిరుద్యోగ యువతీ యువకులు సంబంధిత గ్రామసచివాలయాల్లో మంగళవారం సాయంత్రంలోగా తమ బయోడేటాను నమోదు చేయించుకోవాలని తెలిపారు. కురబలకోట మండలంలోని నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వేర్వేరు ప్రమాదాల్లో 9మందికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

వేర్వేరు ప్రమాదాల్లో 9మంది గాయపడి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసులకథనం మేరకు మదనపల్లెకు చెందిన హుస్సేన్(19) సుహేల్(20) అహమ్మద్(18)లు ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంలో పుంగనూరుకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో ఏడిఎస్ వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులతో పాటు మరో ద్విచక్రవాహనంలో ఉన్న వాహిద్(20)తీవ్రంగా గాయపడ్డారు. వీరిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఒకటవ పట్టణ పలీసులు కేసు విచారణ చేస్తున్నారు. రూరల్ మండలం ఐదవ మైలు వద్ద సోమవారం తెల్లవారుజామున జీపు అదుపుతప్పి చెట్టును ఢీ కొంది. అందులో ఉన్న షఫి(45) నందాల జిల్లా అళ్ళగడ్డకు చెందిన నాగేశ్వర్రావు(40), వాల్మీకిపురం మండలం గంగాదొడ్డి గ్రామానికి చెందిని శ్రీరాములు(47)లు గాయపడ్డారు. వీరిని స్థానికులు మదనపల్లె జల్లా ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వృద్దుడు మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

అనారోగ్యం భరించలేక ఆత్మహత్యకు యత్నించిన వృద్దుడు ఆదివారం రాత్రి మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని బుగ్గకాలువకు చెందిన ఆదినారాయణ(80) అనారోగ్యం భరించలేక 5వతేదీన ఉదయం ఇంటిలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబసభ్యులు ఆయనను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈయన పరిస్తితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సలు నిమిత్తం ఆసుపత్రి వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. దీంతో ఆదినారాయణను కుటుంబసభ్యులు తిరుపతిరుయాకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ ఆదివారం రాత్రి ఆయన మృతి చెందాడు. మృతుని కుమారుడు పిర్యాదుమేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని కలెక్టర్కు వినతి

పీలేరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లా రాయ చోటి జిల్లా పాలనా కార్యాల యంలో జరిగిన స్పందన కా ర్యక్రమంలో అంబేద్కర్ భవ నానికి స్థలం కేటాయంచాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో కలెక్టర్ గిరీషా పీఎస్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా అంబేద్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలని జిల్లా, మండల, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఇది వరలో భవన నిర్మాణం అనువులేనిచోట స్థలాన్ని కేటాయించారు. ఐతే పీలేరు మండలం ప్రభుత్వ భూములు దురాక్రమణలో భాగంగా గూడరేవుపల్లె గ్రామం సర్వే నెంబరు 200-3లో 0.53 సెంట్ల భూమిని రెవెన్యూ శాఖ స్వాధీనం చేసు కున్నారు, కావున ఆస్థలాన్ని అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు కేటాయించాల ని కోరారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి సుభాష్,

# ఎస్బీఐ ముందు ఎన్ఎస్యుఐ నిరసన

పీలేరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః




ఆదాని మోసాలను నిరసిస్తూ ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించుకుందాం అంటూ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమతతేజ ఆధ్వర ంలో పీలేరు ఎస్బీఐ ముందు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా అమతతేజ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి కార్పోరేటర్లకు కొమ్ము కాస్తూ పేద మద్యతరగతి ప్రజలు పొదుపుగా దాచుకున్న డబ్బులను అడ్డదారిలో ఎల్ఐసీ , స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా బలవంతంగా ఆదాని కంపెనీలలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిందన్నారు. హిడెన్భర్గ్ నివేదికను ఆధారంగా తీసుకుని కమిటీ ఎన్క్వయరీలో వేయాలని, సుప్రీం కోర్టు ధర్మాసనంతో విచారణ చేయాలని డిమాండు చేశారు. ఎల్ఐసీ బ్యాంకులలో పెట్టుబడులకు రక్షణ కల్పించాలని ఉభయ సభల్లో ఈవిషయంపై చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో శ్రీకాంత్, సంపత్కుమార్, హేమంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీకి అందరూ సహకరించాలి

కలకడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః



మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ సీహెచ్ నారాయణ, ఏపీఓ చెన్నకేశవులు, ఎన్ఆర్ఈజీఎస్ జేఈ రామకష్ణ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎన్ఆర్ఈజీయస్ పథకంలో జరుగుతున్న పనులపై గ్రామాలలో డీఆర్పీల ద్వారా సామాజిక తనిఖీలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈపనులకు సంబంధించిన రికార్డులను డీఆర్పీలుకు అందజేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ తనిఖీలకు అధికారులు సహకరించాలని తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకంలో తనిఖీచేసిన ఎంపీపీ

కలకడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః



మండల కేంద్రంలో సోమవారం ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ జిల్లా పరిషత్ పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకాలలో తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యత కలిగిన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులతో కలిసి ఎంపీపీ భోజనం చేసి నాణ్యతగా ఉన్నదని తెలిపారు. నాడు-నేడు కింద మంజూరైన బిల్డింగ్ను తనిఖీచేశారు. పోతువారిపల్లె గ్రామంలో నీటి సమస్య ఉందని తెలిసిన తరువాత వారికి పైపులైన ద్వారా నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంఈఓ మునేంద్రనాయక్, ఆర్డబ్ల్యూయస్ ఏఈ ఇరగన్న, రామాంజులు, చరిష్మా, అంజలి, రమేష్ పాల్గొన్నారు.

# వైభవంగా మహా రుద్రాభిషేకం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః



స్థానిక ప్రాచీన లక్ష్మీ కామేశ్వరస్వామివారి ఆలయంలో మాఘమాసం సోమవారం రోజున పురస్కరించుకుని ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలతో పాటు అభిషేకాలు, హోమాది కార్యక్రమాలు వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అంతకుముందు సుప్రభాతసేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి స్వామివారికి అర్చన, క్షీరాభిషేకం, పంచామతాభిషేకం, తదితర కార్యక్రమాల అనంతరం స్వామివారికి మహారుద్రాభిషేకం కన్నుల పండుగగా నిర్వహించారు. మాఘమాసం సోమవారం విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు గోనవరం శీనాస్వామి భక్తులకు వివరించారు. ఈకార ్యక్రమంలో ఆలయ ధర్మకర్త కువైట్ శంకరాచారి, ఉప సర్పంచి కేశవరెడ్డి, చింతల ఆనందరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులను ఆదుకోవాలి

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :



అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులను ప్రతి ఒక్కరూ దయా హృదయంతో ఆదుకోవాలని మహేశ్వర రెడ్డి ఇంగ్లీష మీడియం పాఠశాల కరస్పాండెంట్ మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయంలోని అనాధ వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, తినుబండారాలను వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజేపీ జిల్లా మైనారిటీ ఇన్ఛార్జ్ బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం కలిగిన వ్యక్తి మహేశ్వర రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ మామిడి శ్రీధర్ కుమార్ రెడ్డి అన్నారు. దాన ధర్మాలకు ప్రతీకగా ఉంటూ ప్రస్తుత సమాజంలో పుట్టిన రోజు లాంటి కార్యక్రమాలు ఆర్భాటంగా చేసుకుంటూ ఎక్కడెక్కడో బయట ప్రాంతాలలో స్నేహితులతో కలిసి సంతోషంగా జరుపుకునే రోజులలో అనాధ వృద్ధుల మధ్య వారి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో అభినందనీయం అన్నారు. వృద్ధులకు అవసరమైన అన్ని రకాల తినుబండారాలను ఏర్పాటు చేసి వారి బాగోగులను గురించి అడిగి తెలుసుకోవడం సంతోషకరం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా అనాధ వృద్ధులకు దయా హృదయంతో ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్, రహీం, సుభాన్, ఉదయగిరి చిన్నా, పెద్ద అంకయ్య, మసాన్ బాబా తదితర బిజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సిటిఎం జాతరలో అమ్మవారు ఊరేగింపు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



శ్రీ నలవీర గంగాభవాని జాతర సందర్భంగా సోమవారం అమ్మవారిని ఘనంగా ఊరేగింపు చేశారు. సిటిఎం సర్పంచ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఆనంద పార్థసారధి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం నుంచి అమ్మవారి జాతర ప్రారంభమైంది. మంగళవారం 7న రాత్రి తిరుణాల, బుధవారం పగలు తిరుణాల సందర్భంగా అమ్మవారిని ఊరగింపు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలోనే తొలి జాతరగా నిర్వహించే సిటిఎం గంగజాతర వైభవంగా జరగనున్నది. జాతర సందర్భంగా ఈనెల 9నుంచి 13వరకు సిటిఎంలో ఎద్దుల పరుష జరగనున్నది. జాతరలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ సత్యనారాయణ భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సోమవారం జరిగిన పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారపట్ల సురేంద్రరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ పొగాకు వీరప్రతాప్, వెలుగు చంద్రాలు పాల్గొన్నారు.

## సమస్యలపై వెంటనే స్పందించాలి

దువ్వూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే సమస్యలపై ఆయా శాఖలకు చెందిన అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, తహసీల్దారు రమాకుమారీలు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. మురాయిపల్లెకు చెందిన రైతులు తమ భూమి వేరే పేరు మీద ఆన్‌లైన్ ఉందని గత 2 సంవత్సరాలుగా తిరుగుతున్నా స్పందన లేదని తమకు పరిష్కారం చూపాలని స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దారు తెలిపారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. వీఆర్వోల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎక్కువగా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని, గ్రామ సర్వేయరు, వీఆర్వో కలిసి సమస్యలు పరిష్కరించాలన్నారు. స్పందన దరఖాస్తులు సకాలంలో పరిష్కరించకపోతే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గృహ నిర్మాణంపై ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డితో సమీక్ష నిర్వహించారు. ఇందులో మండలంలో పక్కా గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఉగాధి నాటికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. గుడిపాడులో జరిగే గృహ నిర్మాణాల మాదిరిగానే ఇతర కాలనీల్లో కూడా జరిగేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో విద్యుత్తు అంతరాయంపై ప్రత్యేక దృష్టి పెడతాం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



ఈనెల 21, 22 తేదీల్లో జరగనున్న గంగమ్మ జాతరలో విద్యుత్తులో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టి భక్తులకు విద్యుత్తు సౌకర్యం అందిస్తామని విద్యుత్తు శాఖ డీఈఈ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గంగమ్మ జాతర ప్రాంగణలో విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ జాతరలో విద్యుత్తు దీపాలు అలంకరణ విద్యుత్తు స్తంభాలు డ్యామేజ్ లేకుండా చూడడం చుట్టూ పరిసరాలకు విద్యుత్తు అంతరాయం కలగకుండా వైర్లు ఏర్పాటు అన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ రెండు రాత్రులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు శాఖ అధికారులు జాతరలో అందుబాటులో ఉండి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే విద్యుత్తు అలంకరణలో చాందినీ బండ్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అనంతరం అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. విద్యుత్తు శాఖాధికారులకు అమ్మవారి సన్నిధిలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరినాథ, మానవతా సభ్యులు శివయ్య, అర్చకులు రెడ్డిశేఖర్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### – గడప గడపలో ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల ఆదరణ పొందుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గాదెల గ్రామ పంచాయతీలో పర్యటించి ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిశోర్‌రెడ్డి, సుధాకర్ రాజు, రాష్ట్ర ప్రచార వైసీపీ కార్యదర్శి సీడీ నాగేంద్ర, నరసింహులు, కృష్ణా, తహసీల్దారు పీర్‌మున్నీ, ఎండీవో విజయరావు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :



బద్వేలు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లకు రక్త పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని బద్వేలు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అనంతరం గర్భవతులకు అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆసుపత్రికి వచ్చే రోగులకు బీపి, షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగ్యూ, కిడ్నీ పరీక్షలు, కామెర్ల పరీక్షలు మొదలైన పరీక్షలకు సంబంధించి డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా॥ వినయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, ల్యాబ్ టెక్నీషియన్లు గణేష్, ఆనంద్ బాబు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారులకు సంబంధించి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపి, ఎమ్మెల్యే

రాయచోటి అర్బన్.ఫిబ్రవరి06 ప్రభాతవార్త



కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని సోమవారం సాయంత్రం న్యూ డిల్లీలోని వారి నివాసంలో ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు కలిసి రాయచోటికి సంబంధించిన జాతీయ రహదారుల అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాయచోటి జిల్లా కేంద్రం అయినందును రాయచోటి ప్రాంతంలో ఇప్పుడు మూడు నేషనల్ హైవేలకు అనుగుణంగా కదిరి, రాయచోటి, రాజంపేట, కృష్ణపట్నం రహదారిని నాలుగో హైవేగా మార్చి టెండర్లు పిలవాలని, గతంలో ఈ రహదారిని నేషనల్ హైవేలోకి తీసుకున్నా, నంబర్ ఖరారు కాలేదని, జాతీయ రహదారి పూర్తయితే కదిరి నేషనల్ హైవే నుంచి కృష్ణపట్నం పోర్ట్ వరకు రవాణాకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే వేంపల్లి రాయచోటి రహదారి నిర్మాణంలో భాగంగా రాయచోటి పట్టణంలో పడమర వైపున ఉన్న బైపాస్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మార్చుటకు అంగీకరించారని, ఈ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అదేరకంగా తూర్పున ఉన్న బైపాస్ రోడ్డును కూడా నేషనల్ హైవేలోకి తీసుకుని, కడప రోడ్డులో నుంచి రాజంపేట సుండుపల్లి రోడ్డు , గునికుంట్ల రోడ్డు మీదుగా పీలేరు రోడ్డులోకి కలిపితే ఎంతో సౌకర్యంగా ఉంటుందని దాన్ని ఈ సంవత్సరమే మంజూరు చేయాలని విన్నవించారు. సంబేపల్లి దేవపట్ల జాతీయ రహదారిలో డివైడర్‌ల ఏర్పాటుకు అంగీకారం వచ్చిందని, అక్కడ కూడా సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. రాయచోటి వేంపల్లి రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ఎంపిమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల వినతులపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

## పిర్యాదులకు సత్వరమే న్యాయం అందించాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి. ఫిబ్రవరి 06 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలో ప్రజల సమస్యలు పిర్యాదులు సత్వరం పరిష్కరించాలని వారికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, పిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించినప్పుడే స్పందనకు ప్రయోజనం ఉంటుందన్నారు. స ్పందన కార్యక్రమంలో 56 పిర్యాలు వచ్చాయి. పిర్యాదుదారులు తమ తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ పిర్యాదుదారులతో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## సంక్షేమ పథకాలు పేరుతో రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన సీఎం

సంబేపల్లి.ఫిబ్రవరి06 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు పేరుతో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశాడని సంబేపల్లి తెలుగుదేశం మండల నాయకుడు మల్లు నరసారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం చిన్న జంగంపల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్య యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గ్రామ నాయకులుతో కలిసి ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవలంబిస్తున్న వైఖరిపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని, అధిక ధరలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపుతున్నాడని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, ఈశ్వరయ్య, రమణయ్య, సిద్దరామయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింహవాహనంపై దర్శనమిచ్చిన శ్రీరంగనాథుడు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

పులివెందులలో శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని సింహవాహనంపై ఉంచి విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారిని భక్తులు పెద్దసంఖ్యలో హాజరై దర్శించి పూజలు చేసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు శ్రీరంగనాథుడు సింహవాహనంపై కొలువుదీరి పులివెందుల పట్టణంలోని పురవీధులలో ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈవో కె.వి.రమణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె క్రిష్ణరాజేష్‌శర్మ, అర్చకులు రాజసింహఫణిశర్మ, ఆలయ సిబ్బంది, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అంజన్న దేవాలయం అభివృద్ధి

### –దేవాలయ చైర్మన్ సివి సుబ్బారెడ్డి

రామాపురం. ఫిబ్రవరి 06 ప్రభాతవార్త



అందరి సహకారంతోనే అంజన్న దేవాలయం అభివృద్ధి జరుగుతున్నదని ఓం శ్రీ అభయహస్త ఆంజనేయ స్వామి దేవ స్థానం చైర్మన్ శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ అధినేత చింతల వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ఆయన సోమవారం జాతీయ రహదారిలోనే టోల్‌గేట్ సమీపంలోని నాలుగు గ్రామాల పొలిమేరలో గల సోమారాయుని పేటలో వెలసిన శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి దేవస్థానం రహదారికి ఇరువైపులా దాదాపు 100కు పైగా కొబ్బరి చెట్లను నాటించాడు. ఈ కొబ్బరి చెట్టు నాటే కార్యక్రమానికి స్వామిపై భక్తి భావం కలిగిన మహానుభావులు అక్కడికి చేరుకుని తన వంతు కృషిగా తమ భక్తి భావాన్ని చాటే విధంగా తన చేతులతో కొబ్బరి చెట్టును నాటి భక్తి భావాన్ని పెంపొందించుకున్నారు. దాతలు ప్రజల సహకారంతో అభయహస్త ఆంజనేయ స్వామి దేవాలయం మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు సివి సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం శ్రీ అభయహస్త ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. దేవాలయం చుట్టు ప్రహారీ గోడ నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, అదే స్థలంలో ప్రజలకు అనుగుణంగా ఉండేందుకు కళ్యాణమండం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. దాతలు సహకరిస్తే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు చేపడతానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరా ్మరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఆదిరెడ్డి, వెంకటరామిరెడ్డి, మైనార్టీ నాయకుడు రెడ్డిగపూర్, డా.కెవిఎస్ నాయుడు, అమర్‌నాథరెడ్డి, సుగవాసి పార్థసారధి, యశోదరాణి, రామక్రిష్ణ గౌడ, వెంకటరమణ, వెంటేషు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించండి

పెనగలూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని సోమవారం ఎపి ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో భోజన వసతుల గురించి అడిగి తెలుసుకుని వంట గదిని పరిశీలించారు. వంటకు వాడే నూనెను, కోడిగుడ్ల పరిమాణాన్ని, నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మంచి పోషణ అందేలా కోడిగుడ్డు 52 గ్రాములు ఉండడం హర్షదాయకమన్నారు. విద్యార్థులతో పలు ఆహార విషయాలపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకొన్నారు. ఏది ఏమైనప్పటికి వంటలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సంక్షేమ అధికారి డి.జాకీర్‌హుస్సేన్, ఎఎస్‌డబ్ల్యుఒ జి.ప్రేమ్‌సాగర్, హెచ్‌డబ్ల్యుఒ హరిప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేవైఎం మోడీ కబడ్డీ టోర్నమెంటు ప్రారంభం

పీలేరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్తః



నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకుని బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిమ్మనపల్లె పురుషోత్తం ఆధ్వర్యంలో మోడీ కబడ్డీ టోర్నమెంటును స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు డాక్టర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శులు పులిరెడ్డి నరేంద్రకుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాజాపా రాజకీయ కోణంలోనే కాకుండా భవిష్యత్ తరాలను కూడా దష్టిలో ఉంచుకుని ప్రధానంగా భారతదేశంలో ఉన్నటువంటి యువకులను ఉత్తే జ పరచాలని , యువత పాత్ర నేటి సమాజంలో చాలా ప్రధానమైనదని కాబ ట్టి యువతను శారీరకంగా మానసికంగా దఢపరచాలని మోడీ కబడ్డీ టోర్నమెం టును ప్రారంభించడం జరిగిందన్నారు. యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమన్నారు. సామాజిక విలువలతో పాటు యువతను భాగస్వామ్యం చేయాలని తెలియజేయడం జరిగింది. స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మరియు ఏపీ గురుకుల పాఠశాల జట్ల మధ్య ప్రారంభమైంది. టోర్నమెంటకు రెఫరీగా వ్యాయామ ఉపాధ్యాయులు సాదు ప్రదీప్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, మహదేవనాయుడు, రామాంజులు, అల్లాబక్ష్, తాతయ్య, సుధారాణి, మనోజ్‌కుమార్, మల్లె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్ర అరెస్టు అక్రమం

### – గురిగింజ కుంట శివప్రసాద్ నాయకుడు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



తెదేపా నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని రాష్ట్ర ప్రభఉత్వమే భూ కబ్జాలను ప్రోత్సహిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారిపై అరెస్టులు చేయడం అక్రమమని భూ హరి రెసిడెన్సీలో టీడీపీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు అలియాస్ గుట్ట బాబు మండిపడ్డారు. ఈ సందర్భంగా శివప్రసాద్ నాయుడు సోమవారం మాట్లాడుతూ కృష్ణా జిల్లా మచిలీపట్నం వైసీపీ నాయకులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అధికార పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు జరుగుతున్న కుట్రలను ఆపేందుకు టీడీపీ నాయకులతో స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పోలీసుల అనుమతి తీసుకుంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నా లోకేష్‌పై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని జగన్ సర్కార్ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిలాన్ బాషా, రాయచోటి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి మహదేవపల్లి రమణారెడ్డి, వేంపల్లె మల్లికార్జున రాజు, వేంపల్లె చంద్రశేఖర్‌రాజు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై సమావేశం

సిద్దవటం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం పెన్నానది వంతెన ఆనుకొని ఉన్న సివిల్ జడ్జీ కోర్టులో ఈనెల 11వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని సిద్దవటం కోర్టు సివిల్ జడ్జీ శ్రీనివాస్ కల్యాణ్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం కోర్టులో సోమవారం సాయంత్రం తహసీల్దారు మరియు పోలీసుకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సివిల్ జడ్జీ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ చేపట్టడం జరిగిందన్నారు. కేసులు ఉన్న వారిని పిలిచి రాజీ మార్గం అయ్యే వాటిని లోక్ అదాలత్‌లో పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఏఎస్ఐ చంద్ర నాయక్ ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు.

## లబ్ధి పొందిన ప్రతి వ్యక్తీ జగనన్నకు అండగా వుండాలి

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన ప్రతి వ్యక్తీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమిలేపల్లిగ్రామం దిగువ అమిలేపల్లిలో భూమి పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంతోపాటు తరిగొండలో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు అప్పల్ల, గుర్రంకొండ సర్పంచ్ జమీర్‌అలీఖాన్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఒడిదుడుకులు వున్నా రైతులకు రీసర్వే చేసి సుమారు వెయ్యి కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అందాలన్నా, అభివృద్ధి జరగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తేవాల్సిన భాధ్యత మన అందరిపైనా వుందని అన్నారు. ప్రతి రైతూ ఆర్థికంగా ఎదగాలని ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని సచివాలయ వ్యవస్థకూడా రైతులకోసమేనని అన్నారు. సచివాలయాలలో 600లు సేవలను అందిస్తున్నారని, సచివాలయంలోనే లైసెన్సులు కూడా ఇచ్చే కార్యక్రమాలు చేపడుతారన్నారు. అనంతరం రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, మండల ఆర్‌బికె ఛైర్మన్ జయచంద్రారెడ్డి, గుర్రంకొండ ఎంపిటిసి ఖధీర్, సింగిల్‌వెండ్ అధ్యక్షులు వెంకటశివారెడ్డి, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, జగన్మోహన్, సత్యారెడ్డి, శివారెడ్డి, నూర్, ఆంజినేయులు, చిన్న మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై భార్య కుటుంబ సభ్యుల దాడి

కడప క్రైం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



కడప నగరంలోని తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలో ఏఎస్ఆర్ నగర్లఓ నివాసం ఉంటున్న ఇర్ఫాన్ అనే వ్యక్తిపై కుటుంబంలో ఏర్పడిన మనస్పర్థలతో భార్య మిస్బా, భార్య మేనమామ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న జమాలుద్దీన్, అత్త ఫయాజ్ , మామ బాబ్‌జాన్, మరదలు ఈనెల 5వ తేదీన రాత్రి దాడి చేశారు. ఈ సంఘటనలో బాధితుడు తలపై రాయితో జమాలుద్దీన్ దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన బాధితుడు అస్వస్తతకు గురయ్యాడు. స్థానికుల సహాయంతో అతన్ని కడప రిమ్స్‌లో చేర్పించారు. కేసునమోదు చేసినట్లు తాలూకా సీఐ ఉలసయ్య తెలిపారు.

## బిసి గురుకుల పాఠశాలను పర్యవేక్షించిన ఎంపిపి

నందలూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని మహాత్మాజ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమశాఖ పాఠశాలను మండల ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 రోజుల నుంచి పాఠశాలలోని విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని వస్తున్న సమాచారం తెలుసుకొని తెలుసుకొని సోమవారం ఆసక్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు మండల వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి లు పాఠశాల ఆవరణంలోని విద్యార్థినులతో వారి రోజువారి దినచర్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగవని వారు తెలిపారు. అనంతరం ఎంపిపి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందని, వాటిని పాఠశాలల వారు సక్రమంగా అందివ్వాలని కళాశాల ప్రిన్సిపల్‌కు తెలిపా రు. విద్యార్థులకు ఏవైన ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే మండలంలో ఉన్న వైద్యాధికారులకు సమాచారం ఇస్తే వారినుండి సూచనలు సలహాలు తీసుకొని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఆరోగ్యం సరిగా లేక స్కూల్ నుంచి చాలామంది విద్యార్థులు ఇంటికి వెళ్లారని, అటువంటి సమస్యలు ఉన్నప్పుడు డాక్టర్‌ను సంప్రదించి విద్యార్థులకు సరైన వైద్య పరీక్షలు చేయించవచ్చు కదా అని అన్నారు. ప్రిన్సిపల్ మౌనిక మాట్లాడు తూ విద్యార్థినులు జాతీయ క్రీడల సందర్భంగా సింహాచలం, రాయచోటిలకు వెళ్లారని, అక్కడ వాతావరణం మార్పుల వల్ల కొన్ని ఇబ్బందులు కలిగి ఉండవచ్చునని, వారి ద్వారా తోటి విద్యార్థినులకు సమస్యలు వచ్చాయని, వాటిని ఎప్పటికప్పుడు చూసుకుంటూ జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రస్తుతానికి కొంతవరకు సమస్య తీరిందని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎంపిపి, వైద్యాధికారులు కలిసి భోజనశాలను, పాఠశాల పరిసర ప్రాంతాలను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నందలూరు ఎఎస్ఐ శంకర్‌నాయక్, మండల కోఆప్షన్‌సభ్యులు కలీమ్, వైసిపి నాయకులు నడివీధి సుధాకర్, హిమగిరినాథ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ

### ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట రైల్వేస్టేషన్ సమీపంలో ఆటోను వెనుకభాగంలో లారీ ఢీకొనడంతో ఓబులవారిపల్లె మండలానికి చెందిన నూకరాజు సుబ్బయ్య(70) మృతి చెందగా అందులో ప్రయాణిస్తున్న నాగబోయిన వెంకటేశ్, శ్రీను, మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ఓబులవారిపల్లె మండలం గోవిందంపల్లెకు చెందినవారు. అయితే సోమవారం సుబ్బయ్య ఆరోగ్యం బాగా లేనందున తిరుపతికి చికిత్స తీసుకొని తిరుగు ప్రయాణం శెట్టిగుంట ప్రధానవద్దకు రాగా ఒక్కసారిగా వెనుకనే వస్తున్న లారీ అతివేగంతో ఢీకొనడంతో సుబ్బయ్య అక్కడికక్కడే మృతిచెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. సమాచారం తెలుసుకొన్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని తీసుకువచ్చి కోడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి సుబ్బయ్య మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రాజంపేటకు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఘనంగా ముగిసిన సద్గురు కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాలు

సిద్దవటం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



మండలంలోని శివునిపల్లె గ్రామ సమీపంలో వెలసిన సద్గు రు కాశిరెడ్డినాయన ఆరాధన మ హోత్సవాలు సోమవారం ఘనం గా ముగిశాయి. జనవరి 28 నుంచి 21వ సద్గురు కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాలు జరిగాయని నిర్వాహకులు సద్గురు కాశిరెడ్డినాయన ఆరాధన మహోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం జడ్పీటీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మండల వైసీపీ ఇన్‌ఛార్జి మేడా మధుసూదన్‌రెడ్డిలు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజేశ్వరిరెడ్డి, తుర్రా ప్రతాప్, నాగం నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, రావుల సుబ్బారెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి మాధవరం -1 ఎంపీటీసీ సభ్యులు లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా**

సద్గురు కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. సద్గురు కాశిరెడ్డినాయన్ ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు ఆధ్వర్యంలో సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, పోలీసు బందోబస్తు నిర్వహించారు.

